
# Islamic Guidance Forum

ఇస్లామిక్ గైడెన్స్ ఫోరం




In Telugu

## ప్రపంచ ప్రధాన మతాలలో దేవుడు ఎవరు?


**By**

Shaik Abdul Haleem

Madina Munawwara

షేఖ్ అబ్దుల్ హాలీం

మదీన మునవ్వర.


**Based on Dr. Zakir Naik's Concept of God in Major World Religions**

బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీం

# ప్రపంచ ప్రధాన మతాలలో దేవుడు ఎవరు?

ప్రపంచ ప్రధాన మతాలలో దేవుడు ఎవరు? ముందుగా మనం "మతం", **Religion** అనే పదానికి ఆక్స్ ఫర్డ్ డిక్షనరి ఆధారంగా అర్థాన్ని పరిశీలించినట్లయితే "A belief in a Super Human controlling power, especially a personal God or gods", మనిషిని నియంత్రించే అసాధారణశక్తి ముఖ్యంగా వ్యక్తిగత దేవుడు లేదా దేవుళ్ళ పై నమ్మకం అని ఉంది.

వివిధ మతాలలో దేవుడు ఎవరన్నది తెలుసుకునేందుకు నేను, ఖుర్ఆన్ లో సూర ఆలి ఇమ్రాన్, సూర నంబర్ 3 ఆయత్ నంబర్ 64 లో గ్రంధప్రజలతో మాట్లాడేందుకు సూచించిన విధానాన్ని అనుసరిస్తూ, గ్రంధప్రజలతో పాటు ఇతర ప్రధాన మతాలకు, నమ్మకాలకు చెందిన వారి గ్రంధాలలో ఉన్న దేవుని ఏకత్వాన్ని మీ ముందుంచ దలిచాను.

قُلْ يأَهْلَ الْكِتَـــبِ تَعَالَوْاْ إِلَى كَلِمَةٍ سَوَآءِ بَيْنَنَا وَبَيْنَكُمْ

Say: **"O people of the Scripture! Come to a word" that is the same between us and you** వారికి చెప్పు: ఓ గ్రంధ ప్రజలారా ! మాకు మీకు మధ్య ఉమ్మడిగా ఉన్న ఒక మంచి విషయాన్ని అంగీకరిద్దాం రండి. ఆ మంచి విషయమమేమిటంటే أَلاَّ نَعْبُدَ إِلاَّ اللَّهَ

**That we worship none but Allah (Alone),** మనం అల్లాహ్ ను తప్ప మరెవ్వరిని ఆరాధించకూడదు.

وَلاَ نُشْرِكَ بِهِ شَيْئاً

**And that we associate no partners with Him** మరియు ఆయనకు సాటి కల్పించకూడదు.

وَلاَ يَتَّخِذَ بَعْضُنَا بَعْضًا أَرْبَابًا مِّن دُونِ اللَّهِ

"**and that none of us shall take others as lords besides Allah.**" మనలో ఎవ్వరు అల్లాహ్ ను తప్ప ఇతరుల్ని ప్రభువులుగా, పోషకులుగా స్వీకరించకూడదు.

فَإِن تَوَلَّوْاْ فَقُولُواْ اشْهَدُواْ بِأَنَّا مُسْلِمُونَ

దీన్ని కూడా వారు అంగీకరించకపోతే మేము ముస్లింలమన్నదానికి మీరే సాక్షులు. అని చెప్పండి.

ఈ ఆయత్ గ్రంధప్రజలతో మాట్లాడే సులువైన విధాన్నాన్ని చూపుతుంది. ఎప్పుడైతే మనం, మనలోని ఉమ్మడి విషయాలను ముందుగా అంగీకరించినట్లయితే, తేడాలను సులువుగా పరిష్కరించుకోవచ్చు. అందుకే

تَعَالَوْاْ إِلَى كَلِمَةٍ سَوَاءٍ بَيْنَنَا وَبَيْنَكُمْ

మాకు మీకు మధ్య ఉమ్మడిగా ఉన్న ఒక మంచి విషయాన్ని అంగీకరిద్దాం రండి. ఆ ఉమ్మడి విషయమేంటంటే,

أَلاَّ نَعْبُدَ إِلاَّ اللَّه మనం అల్లాహ్ ను తప్ప మరెవ్వరిని ఆరాధించకూడదు. وَلاَ نُشْرِكَ بِهِ شَيْئاً మరియు ఇతరులను ఆయనకు సాటి కల్పించకూడదు. ప్రపంచంలోని అన్ని ప్రధాన మతగ్రంధాలలో ఉన్న సర్వసామాన్యమైన విషయమేమిటంటే వారు నమ్మే, పూజించే దేవుడే వారికి మరియు ఇతరులకు కూడ దేవుడు అని నమ్ముతారు. ఉదాహరణకు హిందువులు పూజించే దేవుడే హిందువులకు మరియు ఇతర మతస్థులకు కూడా దేవుడు అని నమ్ముతారు. అలాగే క్రైస్తవులు పూజించే దేవుడే వారికి మరియు ఇతర మతస్థులకు కూడా దేవుడు అని నమ్ముతారు. అట్లే ముస్లింలు ఆరాధించే అల్లాహ్ యే ముస్లింలకు, మరియు ఇతర మతస్థులకు కూడా దేవుడు అని నమ్ముతారు. దేవుని గురించి తెలుసుకునేందుకు సరైన మరియు మంచి పద్ధతేమిటంటే ఆ మతానికి చెందిన మతగ్రంధాలను చదివి అవి దేవుని గురించి ఏం చెబుతాయో అర్థం చేసుకోవటం. ఆ మతానుచరులను చూసి మతాన్ని అర్థం చేసుకోవటం అన్ని వేళలా సరికాదు. ఎందుకంటే చాలాసార్లు ఆ మతానుచరులకే వారిమతం గురించి తెలియకపోవచ్చు. కావున మనమిప్పుడు మతగ్రంధాల ఆధారంగా దేవుడు ఎవరో తెలుసుకుందాం !

# హిందూ మతంలో దేవుడు ఎవరు?

హిందూ మతంలో దేవుడు ఎవరన్నది తెలుసుకునే ముందు మనం "హిందు" అనే పదాన్ని పరిశీలిద్దాం! హిందువులకు చెందిన జీవన విధానానికి ఇవ్వబడిన పేరు "హిందూత్వం". హిందువు లేదా హిందూత్వం అనే పదాలు ఈనాటి కాలంలో హిందువులు ఆచరించే ఏగ్రంధంలో కూడ రాసిలేవు. హిందువు అనేది భౌగోళిక పదం మాత్రమే, సింధూనది అవతల నివసించేవారిని సింధువులు, లేదా హిందువులు అంటారు. సింధూనది అవతల నివసించేవారు క్రైస్తవులయిన, ముస్లింలయిన, సిక్కులైన, జైనులైన, ఆస్థికులైన, నాస్థికులైన వారందరు భౌగోళికంగా హిందువులు అని పిలవబడతారు, కాని వారు ధార్మికంగా తమ తమ మతాలకు చెందినవారవుతారు.

"హిందువు" అనే పదం యొక్క మూలాధారాలను పరిశీలిస్తే **Encyclopedia of Religions & Ethics, NEWYORK, 1965, Vol. 6, Page # 699** లో "హిందువు" అనే పదం మొట్టమొదటి సారిగా ముస్లింలు భారతదేశానికి వచ్చిన తర్వాత వాడబడింది అని రాసియుంది. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి ప్రధాని అయిన శ్రీ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గారు రచించిన **Discovery of India , New Delhi, 1983, Page # 74** లో "హిందు" అనే పదం మొట్టమొదటి సారిగా 8 వ శతాబ్దపు తాంత్రిక పుస్తకంలో కనపడింది అని, మరియు అది ఏ మతానికి, ధర్మానికి, చెందిన పదం కాదు, కేవలం భౌగోళిక పదం మాత్రమే. మరియు **Encyclopedia Britannica Vol. 20, Page No. 581** లో "వేలకొద్ది జాతులు, ప్రజాతులుగా విభజించబడి, ప్రతి జాతికి ఒక ఆచారం ఉన్న వారందరిని వేర్వేరు పేర్లతో పిలవడం కష్టం కావున బ్రిటిష్ గ్రంధకారులు వారందరిని కలిపి హిందువులని పిలుస్తారు" అని రాసియుంది.

సాధారణ హిందువుని మీరెంతమంది దేవుళ్ళని నమ్ముతారని అడిగితే కొందరు ముగ్గురని, ఇంకొందరు ముప్పై మూడని, మరికొందరు వేయిఅని, ఇతరులు ముప్పైమూడు కోట్లని చెబుతారు. కాని హిందూమత గ్రంధ జ్ఞానం కల్గిన పండితులను అడిగితే హిందువులు ఒకేఒక్క దేవుడిని నమ్మాలని చెబుతారు. హిందువులకు మరియు ముస్లింలకు గల తేడా ఏమిటంటే సాధారణంగా హిందువులు అద్వైత సిద్ధాంతాన్ని **(Pantheism)** నమ్ముతారు. సూర్యుడు, చంద్రుడు, చెట్టు, పాము అంతటా మరియు అందరూ దేవుళ్ళే అని నమ్ముతారు. ముస్లింలేమని నమ్ముతారంటే అన్నీ దేవుడివే, అంతా దేవునిదే. **God With apostrophe "S" Every thing belongs to GOD.** సూర్యుడు, చంద్రుడు, చెట్టు, పాము అన్నీ దేవుడివే, అన్నీ దేవుడికి చెందినవే అంటే దేవుడి సృష్టితాలే. హిందువులేమో అంతటా దేవుడే అంటారు, ముస్లింలేమో అన్నీ దేవుడివే అని

నమ్ముతారు తేడా ఏమిటంటే **apostrophe "S"**. ఈ తేడాని అధిగమిస్తే ఇన్హా అల్లాహ్ హిందువులు, మరియు ముస్లింలు ఏకమైపోవచ్చు. ఎలా ఏకం చేయగలం ?

تَعَالَوْاْ إِلَى كَلِمَةٍ سَوَآءٍ بَيْنَنَا وَبَيْنَكُمْ

మాకు మీకు మధ్య ఉమ్మడిగా ఉన్న ఒక మంచి విషయాన్ని అంగీకరిద్దాం రండి. ముందుగా మనం హిందూ మతగ్రంధాల ఆధారంగా దేవుడు ఎవరో తెలుసుకుందాం. భగవద్గీత 7 వ అధ్యాయం 20 వ వాక్యంలో

कामैस् तैस्तैर् हृतज्ञानाः प्रपद्यन्तेऽन्यदेवताः ।
तं तं नियमम् आस्थाय प्रकृत्या नियताः स्वया ॥७.२०॥

**Those whose intelligence has been stolen by material desires worship demigods.**

ప్రాపంచిక కోరికలచే వివేకము కోల్పోయిన వారు, పరమాత్మను కాక ఇతరులను ఆరాధించుచున్నారు.

అంటే అసలైన దేవుడిని కాక ఇతరులను పూజిస్తున్నారు. ఉపనిషత్తుల్లో చందోద్య ఉపనిషత్తు **6**వ అధ్యాయం **2**వ భాగం,**1**వ వాక్యంలో "एकमेवाद्वितीयम्" He is one only, not the second. అంటే ఆయన ఒకే ఒక్కడు, అధ్వితీయుడు. ఖుర్ఆన్ లోమాదిరిగా సూర ఇఖ్లాస్, సూర నంబర్ **112** :ఆయత్ నంబర్ **1**లో

قُلْ هُوَ اللَّهُ أَحَدٌ **Say: "He is Allah, One and only.** చెప్పు: ఆయనే అల్లాహ్ ఒకేఒక్కడు . అలాగే మనం శ్వేతారస్వతార ఉపనిషత్తును పరిశీలించినట్లయితే శ్వేతారస్వతార ఉపనిషత్తు **6**వ అధ్యాయం, **9**వ వాక్యంలో "न चास्य कश्चिज्जनिता न चाधिपः" **Of Him neither Parents not Lords!** ఆయనకు తల్లి దండ్రులు గాని, ప్రభువులు గాని లేరు. ఖుర్ఆన్ లో సూర ఇఖ్లాస్, సూర నంబర్ **112** :ఆయత్ నంబర్ **3** లో لَمْ يَلِدْ وَلَمْ يُولَدْ: **He begets not, nor was He begotten** ఆయనకు ఎలాంటి సంతానము లేదు, ఆయన ఎవరికీ సంతానము కాదు. అలాగే శ్వేతారస్వతార ఉపనిషత్తు **4**వ అధ్యాయం, **19**వ వాక్యంలో "न तस्य प्रतिमा अस्ति" **There is no image for him.** ఆయనకెలాంటి ప్రతిమ, రూపం, విగ్రహం, కాని లేవు. ఖుర్ఆన్ లో సూర ఇఖ్లాస్, సూర నంబర్ **112** :ఆయత్ నంబర్ **4** లో

وَلَمْ يَكُنْ لَّهُ كُفُواً أَحَدٌ **And there is none comparable to Him. This means that there is none similar to Him, none equal to Him and there is nothing at all like**

**Him.** ఆయన లాంటి వారెవరూ లేరు, ఆయన లాంటి వస్తువేదీ లేదు. ఆయన్ని పోలినదేదీ లేదు. అలాగే శ్వేతారస్వతార ఉపనిషత్తులోని తరువాత వాక్యం అంటే శ్వేతారస్వతార ఉపనిషత్తు **4**వ అధ్యాయం, **20**వ వాక్యాన్ని పరిశీలించినట్లయితే " न संद्रशे तिष्टति रूपमस्य न चक्शुषा पश्यति कश्चनौनम् ..... " **His form cannot be seen, No one can see Him with the eyes.** ఆయన రూపాన్ని ఎవరూ గ్రహించలేరు, కళ్లతో ఎవ్వరూ ఆయన్ని చూడలేరు. ఇదేరకమైన భావం కల్గిన వాక్యం ఖుర్ఆన్ లో సూర అన్ఆమ్, సూర నంబర్ **6**: ఆయత్ నంబర్ **103** లో

لاَّ تُدْرِكُهُ الأَّبْصَـــرُ وَهُوَ يُدْرِكُ الأَّبْصَـــرَ

**No vision can grasp Him, but His grasp is over all vision.** ఎవరి చూపులూ ఆయన్ని అందుకోలేవు. ఆయన మాత్రం అందరి చూపుల్ని అందుకోగలడు. హిందూ మతగ్రంధాలలో అన్నింటికన్నా పవిత్రమైనవి మరియు పురాతనమైనవి వేదాలు. ప్రధానంగా నాలుగు వేదాలున్నాయి. **1**.ఋగ్వేదం **2**. యజుర్వేదం **3**. సామవేదం **4**. అధర్వణ వేదం.

యజుర్వేదం లో **32**వ అధ్యాయం, **3**వ వాక్యాన్ని పరిశీలించినట్లయితే "न तस्य प्रतिमा अस्ति" **There is no image for him.** ఆయనకెలాంటి ప్రతిమ, రూపం, విగ్రహం, కాని లేవు. మరియు అలాగే అదే వాక్యంలో **He is Unborn and he should be worshipped.** ఆయన పుట్టుక లేనివాడు, ఆయన్నే పూజించాలి. అలాగే యజుర్వేదం లో **40**వ అధ్యాయం, **8**వ వాక్యాన్ని పరిశీలించినట్లయితే **He is Bodiless and Pure** ఆయనకు శరీరం లేదు మరియు పవిత్రుడు. యజుర్వేదం లో **40**వ అధ్యాయం, **9**వ వాక్యంలో **They are entering in to darkness who worship the "ASAMBHUTI"** అసంభూతి అంటే గాలి, నీరు, అగ్ని ఇలాంటి వాటిని పూజించేవారు అంధకారంలో ప్రవేశించుచున్నారు. తర్వాత **They are entering in to more darkness who worship the "SAMBHUTI"** సంభూతి అంటే సృష్టించబడినవి, తయారు చేసుకున్నవి అంటే విగ్రహాలు ,శిల్పాలు మొదలైనవి. వీటిని పూజించేవారు గాడాంధకారంలో ప్రవేశించుచున్నారు.

అధర్వణ వేదం **20**వ పుస్తకం **58**వ అధ్యాయం, **3**వ వాక్యంలో

"देव् महा ओसि" **GOD is verily Great, Allahu Akbar: Allah is the greatest.**

అన్ని వేదాలలో పురాతనమైనది, ఋగ్వేదం. ఋగ్వేదం **1**వ పుస్తకం **164**వ మంత్రం **46**వ వాక్యంలో एकं सत्विप्रो बहुधा वेदन्त्या .... **Sages call one GOD by many names.** (విప్రులు) ఋషులు ఒకే దేవున్ని ఎన్నో పేర్లతో పిలుస్తారు. అంటే దేవునికి ఎన్నో పేర్లున్నాయి. ఒక్క ఋగ్వేదంలోనే దేవునికి చెందిన **33** సుగుణాలు (పేర్లు) పేర్కొనబడ్డాయి. వాటిలో చాలా ఋగ్వేదం **2**వ పుస్తకం **1**వ మంత్రంలో తెలుపబడ్డాయి. వాటిలో ఒకటి "బ్రహ్మ" అంటే The Creator , సృష్టి కర్త అని ఋగ్వేదం **2**వ పుస్తకం **1**వ మంత్రం **3**వ వాక్యంలో పేర్కొనబడింది. "బ్రహ్మ" అనే పదాన్ని అరబీ భాషలోకి అనువదిస్తే **"KHALIQ"** అవుతుంది. దేవున్ని అంటే అల్లాహ్ ను ఎవరైనా "ఖాలిక్", సృష్టి కర్త, బ్రహ్మ అనటంలో మాకేమి అభ్యంతరం లేదు, కాని ఎవరైనా బ్రహ్మ అంటే నాలుగు తలలు, ప్రతీ తలపై కిరీటం, నాలుగు చేతులు ప్రతీ చేతిలో ఆయుధాలు ధరించిన దేవుడు అని అంటే మేము ముస్లింలము తీవ్రమైన అభ్యంతరం తెలుపుతాము. పైగా ఇది యజుర్వేదం లో **32**వ అధ్యాయం, **3**వ వాక్యంలో కూడా నిషేధించబడినది. "न तस्य प्रतिमा अस्ति" **There is no image for him.** ఆయనకెలాంటి ప్రతిమ, రూపం, విగ్రహం, కాని లేవు.

అలాగే ఋగ్వేదం **2**వ పుస్తకం **1**వ మంత్రం **3**వ వాక్యంలో పేర్కొనబడిన మరొక సుగుణమేమిటంటే "విష్ణువు" అంటే **Sustainer** పోషకుడు, అరబీ భాషలోకి అనువదిస్తే **"RABB"** అవుతుంది. అల్లాహ్ ను ఎవరైనా "రబ్", **Sustainer** పోషకుడు, విష్ణువు అనటంలో మాకేమి అభ్యంతరం లేదు, కాని ఎవరైనా "రబ్" అంటే విష్ణువు నాలుగు చేతులు, ఒక చేతిలో చక్రం, మరొక చేతిలో శంఖం ధరించి, గద్ద పై విహరిస్తూ, శేషతల్పం పై శయనించిన దేవుడు అని అంటే మేము ముస్లింలము తీవ్రమైన అభ్యంతరం తెలుపుతాము. పైగా ఇది హిందూమత గ్రంథాలలో కూడా నిషేధించబడినది. యజుర్వేదం లో **40**వ అధ్యాయం, **8**వ వాక్యంలో **He is Bodiless and Pure** ఆయనకు శరీరం లేదు మరియు పవిత్రుడు. మరియు యజుర్వేదం లో **32**వ అధ్యాయం, **3**వ వాక్యం మరియు శ్వేతారస్వతార ఉపనిషత్తు **4**వ అధ్యాయం, **19**వ వాక్యం "न तस्य प्रतिमा अस्ति" **There is no image for him.** ఆయనకెలాంటి ప్రతిమ, రూపం, విగ్రహం, కాని లేవు.

అలాగే ఋగ్వేదం **8**వ పుస్తకం 1వ మంత్రం **1**వ వాక్యంలో **"Don't Worship anyone besides Him Praise Him alone "** ఆయన్నితప్పఇతరులనెవ్వరనీ పూజించకండి, మరియు ఆయన్నే స్తోత్రించండి. అలాగే ఋగ్వేదం **5**వ పుస్తకం **8**వ అధ్యాయం, **1**వ వాక్యంలో **"Verily great is the glory of the creator"** ఖుర్ఆన్ లో సూర ఫాతిహా, సూర నంబర్ **1**: ఆయత్ నంబర్ **1** లో మాదిరిగా

الْحَمْدُ لله رَب الْعَالَمِينَ సర్వ స్తోత్రాలు, ప్రశంసలు సమస్తలోకాలకు ప్రభువైన అల్లాహ్ కే చెల్లును. అలాగే ఋగ్వేదం **3**వ పుస్తకం **34**వ మంత్రం, **1**వ వాక్యంలో **"He is the bounties giver"** మరియు యజుర్వేదం లో **40**వ అధ్యాయం, **16**వ వాక్యంలో **"Lead us to the good path and save us from the sin which makes us wander and go astray"** ఖుర్ఆన్ లో సూర ఫాతిహా, సూర నంబర్ **1**: ఆయత్ నంబర్ **6, 7** లో మాదిరిగా

اهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ – صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلاَ الضَّآلِّينَ

మాకు రుజుమార్గం చూపించు, నీ ఆగ్రహానికి గురైె దారితప్పిన వారి మార్గం కాకుండ, నీ అనుగ్రహానికి పాత్రులైన వారి మార్గమే చూపించు. హిందువుల బ్రహ్మసూత్రమేమిటంటే "एकं ब्रह्मा द्वित्या नास्ति, नेह् नास्ति, नास्ति किंचन्" **There is only one GOD, not the second, not at all not at all not in the least bit.** దేవుడు ఒక్కడే, రెండోవాడు లేడు, కొంచెమైన కొంచెమైన లేడు .

**"भगवान एकही हैं दूसरों नहीहैं, नहीहैं नहीहैं झरों भी नहीहैं".**

## సిక్కు మతంలో దేవుడు ఎవరు?

**15** వ శతాబ్దపు ఆఖరున, పంజాబ్ లో, గురు నానక్ సిక్కు మతాన్ని స్థాపించారు. దీంట్లో **10** మంది గురువులున్నారు. మొదటి వారు గురు నానక్ మరియు ఆఖరున **10**వ వారు గురు గోవిందసాహెబ్. గురు నానక్ క్షత్రియ వంశంలో జన్మించారు. ఆయన ముస్లింల చే చాలా ప్రభావితులయ్యారు. సిక్కు అనే పదం "శిష్య" అనే పదం నుండి వచ్చింది. శిష్య అంటే విద్యార్థి, అనుచరుడు. సిక్కుల పవిత్ర గ్రంధం గురుగ్రంథ్ సాహెబ్. సిక్కులు ముఖ్యంగా ఐదు **"K"** లను ఉంచుకోవాల్సియుంటుంది. వీటిద్వారా చాలా సులువుగా సిక్కులను గుర్తించవచ్చు.

మొదటి **K** = కేశ్ = కేశాలను కత్తిరించకూడదు,

రెండవ **K** = కంగ = దువ్వెన,

మూడవ **K** = కడ = లోహపు కడియం,

నాల్గవ **K** = క్రిపాన్ = చిన్న కత్తి,

ఐదవ **K** = కచ్చ = మోకాళ్ల వరకు ఉండే చెడ్డీలు.

మనం సిక్కుల పవిత్ర గ్రంధం గురుగ్రంథ్ సాహెబ్ ను పరిశీలించినట్లయితే సిక్కు మతంలో దేవుడు ఎవరన్నది తెలుస్తుంది. గురుగ్రంథ్ సాహెబ్ **1**వ అధ్యాయం, **1**వ వాక్యంలో సిక్కుల "మూలమంత్రం" ఉంది. దీన్ని "జాపూజీ మూలమంత్రం" అని కూడా అంటారు. దీనిలో ఒకేఒక్క దేవుడున్నాడున్నాడని , ఆయన్ని "దద్రు" అంటే సృష్టి కర్త , భయంలేనివాడు, చావులేనివాడు, పుట్టకలేనివాడు , గొప్పవాడు , అమిత దయాళువు అని యుంది. సిక్కు మతం ఏకేశ్వరోపాసనను నమ్ముతుంది. గురుగ్రంథ్ సాహెబ్ లో దేవునికి చెందిన చాలా సుగుణాలు పేర్కొనబడ్డాయి, వాటిలో ముఖ్యంగా కర్తార్ = కర్త , సృష్టి కర్త: ఆకాల్ = శాశ్వతుడు: సత్యనామ = పరిశుద్ధుడు , పవిత్రుడు: సాహిబ్ = ప్రభువు: పర్వర్దిగార్ = ప్రభువు: రహీం = కరుణామయుడు, కరీం అని , మరియు వాహెగురు అంటే నిజమైన దేవుడు అని పేర్కొనబడ్డాయి. సిక్కుమతం ఒకేఒక్క దేవున్నినమ్మటమే కాక అవతారవాదాన్ని, విగ్రహారాధనను కూడా ఖండిస్తుంది.గురునానక్ సంత్ కబీర్ చే చాలా ప్రభావితులయ్యారు. గురుగ్రంథ్ సాహెబ్ లో మనం కబీర్ (దోహా) పద్యాలను కూడా గమనించవచ్చు. వాటిల్లో ఒకటి "దుఖ్ మే సుమిరన్ సబ్ కరే సుఖ్ మే కరేన కోయ్ , జో సుఖ్ మే సుమిరన్ కరే దుఖ్ కహా సే హెూయ్ " దు:ఖంలో అందరూ దేవున్ని తలుస్తారు , కాని సుఖంలోఎవ్వరూ తలచుకోరు. ఎవరైతే సుఖంలో దేవున్ని తలుస్తారో , అతనికి దు:ఖమే కలుగదు కదా **!**

ఇలాంటి విషయమే ఖుర్ఆన్ లో సూర జుమర్ సూర నంబర్ **39** ఆయత్ నంబర్ **8** లో చెప్పబడింది. "మానవుడు ఆపద వచ్చినప్పుడు తన ప్రభువును మొరపెట్టుకుంటాడు, అయితే అతని ప్రభువు అతనిపై తన అనుగ్రహం కురిపించగానే, అతను లోగడ మొరపెట్టుకున్న ఆపద మరచిపోయి, ఇతరుల్నిఆయనకు సాటి కల్పిస్తాడు".

## యూదు, మరియు క్రైస్తవ మతాలలో దేవుడు ఎవరు?

ముందుగా మనం యూదుమతాన్ని పరశీలిద్దాం, పాతనిబంధన గ్రంధంలో మోషే ప్రవక్త **(ఆయనపై శాంతి కలుగు గాక !)**ఇలా చెబుతున్నారు **!** ద్వితీయోపదేశ కాండం **6**వ అధ్యాయం, **4**వ వాక్యంలో

שמע ישראל יהוה אלהינו יהוה אחד׃ Deu 6:4

**"Shama Israelo Adna ilahaino adna ikad ".** ఇది హీబ్రూ భాషలోని వాక్యం, దీని అర్థం **Hear oh Israel, the Lord our God, is one Lord'. That means... 'God is One and Only'.** అంటే "ఓ ఇస్రాయీలులారా ! వినండి, మన ప్రభువైన దేవుడు ఒకేఒక్క దేవుడు". మరియు యెషయా గ్రంధం **43**వ అధ్యాయం, **11**వ వాక్యంలో **"even I, am the LORD; and beside me there is no savior"** "నేను మాత్రమే ప్రభుడను, నేను తప్ప రక్షించువాడెవడూ లేడు". మరియు యెషయా గ్రంధం **45**వ అధ్యాయం, **5**వ వాక్యంలో **"I am the LORD, and there is none else, there is no God beside me".** "నేనే ప్రభుడను, నాకు సాటివాడు లేడు, నేను తప్ప వేరొక వేల్పులేడు". అలాగే యెషయా గ్రంధం **46**వ అధ్యాయం, **9**వ వాక్యంలో **"I am Lord, and there is none else - I am God, and there is nothing like Me".** "నేను దేవుడను మరొక వేల్పులేడు, నేను దేవుడను నాకు సాటి దైవం లేడు". అలాగే నిర్గమకాండము **20**వ అధ్యాయం, **3** నుండి **5**వాక్యాలలో **"Thou shall have no other Gods besides Me'. Thou shall make unto thee no graven image of any likeness, of anything that is in the heavens above, that is in the earth beneath, and that is in the water under the earth. Thou shall not bow down to them, nor serve them, for I the Lord, the God, is a jealous God."** ఇదే విషయము ద్వితీయోపదేశ కాండం **5**వ అధ్యాయం, **7** నుండి **9** వాక్యాలలో మరల చెప్పబడింది**"Thou shall have no other Gods besides Me'. Thou shall make unto thee no graven image of any likeness, of anything that is in the heavens above, that is in the earth beneath, and that is in the water under the earth. Thou shall not bow down to them, nor serve them, for I the Lord, the God, is a jealous God."** అంటే

"మీకు నేను తప్ప మరొక దేవుడు లేడు, పైనున్న ఆకాశమునందు క్రిందనున్న భూమియందు, భూమి అడుగున ఉన్న నీళ్ల యందు ఉండు ఏ వస్తువు యొక్క ప్రతిరూపము గాని, విగ్రహమును గాని మీరు నిర్మించరాదు. మీరు వానికి మ్రొక్క గూడదు వానిని పూజించకూడదు మీ దేవుడను అయిన నేను అసూయ కలవాడను ". మనం పాతనిబంధనల గ్రంధాన్ని చదివినట్లయితే యూదుమతంలో దేవుడు ఎవరో తెలుసుకోవచ్చు. యూదుమతం ఒకేఒక్క దేవున్ని నమ్ముతుంది , అన్ని రకాల విగ్రహారాధననూ ఖండిస్తుంది.

క్రైస్తవ మతంలో దేవుడు గురించి తెలుసుకోబోయే ముందు ఇక్కడ కొన్ని విషయాలను తెలుసుకోవటం ఎంతో అవసరం. క్రైస్తవేతర మతాలలో యేసు క్రీస్తుని (ఆయనపై శాంతి కలుగు గాక !) తప్పని సరిగా నమ్మాలని చెప్పే ఒకే ఒక్క మతం "ఇస్లాం". యేసు క్రీస్తుని నమ్మని ముస్లిం, ముస్లిమే కాదు. ఆయన అల్లాహ్ సుభహానవుతఆలా యొక్క గొప్ప ప్రవక్త అని మేము నమ్ముతాము. ఆయన తండ్రిలేకుండానే జన్మించారని ఈనాటి చాలామంది ఆధునిక యుగపు క్రైస్తవులు నమ్మనప్పటకీ మేము నమ్ముతాము. ఆయన దేవుని ఆజ్ఞతో మృతులకు ప్రాణం పోశారని మేము నమ్ముతాము. పుట్టుగుడ్డివారిని కుష్టురోగులను దేవుని అనుమతితో నయంచేశారనీ మేము

నమ్ముతాము. క్రైస్తవులు మరియు ముస్లింలు ఇలా ఒకరి నమ్మకాలను ఇంకొకరు బలపరుచుతున్నప్పటికీ దారులు విడిపోయాయి. చాలామంది క్రైస్తవులు యేసు క్రీస్తే దేవుడు, ఆయనే స్వయంగా తాను దేవుడినని అన్నారని అంటారు. కాని మనం బైబిల్ చదివినట్లయితే నిజానికి యేసు క్రీస్తు "నేను దేవుడినని " కాని లేదా "నన్ను పూజించండి" అన్నట్లు కాని బైబిల్ మొత్తంలో ఎక్కడా లేదు. అంటే యేసు క్రీస్తు "నేను దేవుడినని " లేదా "నన్ను పూజించండి" అని బైబిల్ మొత్తంలో ఎక్కడా అనలేదు. కాని బైబిల్ ను చదివినట్లయితే యోహాను సువార్త **14**వ అధ్యాయం, **28** వాక్యంలో **"My Father is Greater than I"** నా తండ్రి నాకంటే గొప్పవాడు. మరియు యోహాను సువార్త **10**వ అధ్యాయం, **29** వాక్యంలో **"My Father is Greater than All "** నా తండ్రి అందరికన్నా గొప్పవాడు అని రాసియుంది. మరియు ముత్తయి సువార్త **12**వ అధ్యాయం, **28**వాక్యంలో **"I cast out devils by the Spirit of God"** నేను దేవుని ఆత్మ ద్వారా దయ్యాలను ప్రారదోలుతున్నాను. మరియు లూకా సువార్త **11**వ అధ్యాయం, **20**వాక్యంలో **"I with the finger of God cast out devils"** నేను దైవశక్తి తో దయ్యాలను వదిలిస్తున్నాను. మరియు యోహాను సువార్త **5**వ అధ్యాయం, **30** వాక్యంలో **"I can of mine own self do nothing: as I hear, I judge: and my judgment is just; because I seek not mine own will, but the will of the Father which hath sent me".** నా అంతట నేను ఏమియు చేయజాలను, ఆయన చెప్పినట్లు తీర్పు చేయుదును. నా తీర్పు న్యాయమైనది, ఏలయన నేను నా ఇష్టానుసారం కాక నన్ను పంపినవాని చిత్త ప్రకారమే చేయగోరుదును. ఎవరైన, నా ఇష్ట ప్రకారం కాక దేవుని చిత్తానుసారం నడుచుకుంటానంటే అతడు ముస్లిం అని అర్థం. ఇస్లాం అంటే "తనఇఛ్చాశక్తిని దేవునికి సమర్పించుకోవటం". ఎవరైతే తనఇఛ్చాశక్తిని దేవునికి సమర్పించుకున్నారో అతడు ముస్లిం అవుతాడు. మరియు ముత్తయి సువార్త **5**వ అధ్యాయం, **17** నుండి **20**వాక్యాలను పరిశీలించినట్లయితే

**17 Think not that I am come to destroy the law, or the prophets: I am not come to destroy, but to fulfill.**

**18 For verily I say unto you, Till heaven and earth pass, one jot or one tittle shall in no wise pass from the law, till all be fulfilled.**

**19 Whosoever therefore shall break one of these least commandments, and shall teach men so, he shall be called the least in the kingdom of heaven: but whosoever shall do and teach them, the same shall be called great in the kingdom of heaven.**

**20 For I say unto you, That except your righteousness shall exceed the righteousness of the scribes and Pharisees, ye shall in no case enter into the kingdom of heaven.**

**17.** నేను ధర్మశాస్త్రాన్ని, ప్రవక్తల ప్రభోధనలను రద్దు చేయటానికి వచ్చాననుకోవద్దు. నేను వాటిని రద్దు చేయటానికి రాలేదు, వాటిని పూర్తి చేయటానికి వచ్చాను.

**18.** పరలోక, భూలోకములు గతించినను ధర్మశాస్త్రములోని ఒక అల్పాక్షరమైనను ఒక పొల్లు అయినను వ్యర్థము గాక అంతయు నెరువేరునని, నొక్కి వక్కాణించుచున్నాను.

**19.** కాబట్టి ఎవడు ఈ ఆజ్ఞలలో ఏఅత్యల్పమైన దానినైనను భంగపరిచి, అట్లు జనులకు బోధించునో అట్టివాడు పరలోక రాజ్యమున అత్యల్పుడుగా పరిగణించబడును. ఎవడు ఈ ధర్మశాస్త్రమును ఆచరించి, అట్లు జనులకు బోధించునో అట్టివాడు పరలోక రాజ్యమున అత్యధికుడుగా పరిగణించబడును.

**20.** ధర్మశాస్త్ర బోధకులకంటె, పరిసయ్యులకంటే, నీతివంతమైన జీవితము జీవించిననే తప్ప పరలోక రాజ్యమున ప్రవేశింపరని చెప్పుచున్నాను.

మరియు ముత్తయి సువార్త **19**వ అధ్యాయం, **16** నుండి **17**వాక్యాలను పరిశీలించినట్లయితే [16] **And, behold, one came and said unto him, Good Master, what good thing shall I do, that I may have eternal life?**
[17] **And he said unto him, Why callest thou me good? there is none good but one, that is, God: but if thou wilt enter into life, keep the commandments.**

**16.** అంతట ఒక యువకుడు యేసుని సమీపించి బోధకుడా! నిత్యజీవితం పొందుటకు నేను చేయవలసిన మంచిపని ఏమి**?** అని ప్రశ్నించెను.

**17.** మంచిని గురించి నన్నేల ప్రశ్నించెదవు**?** మంచివాడు ఒక్కడే, నిత్యజీవినం పొందగోరినచో దైవాజ్ఞలను ఆచరించుము. అని యేసు సమాధానమిచ్చెను. అంటే మీరు దేవుని రాజ్యంలో ప్రవేశించాలని కోరుకుంటే మోషే ప్రవక్త బోధనలను అనుసరించాలి. పాతనిబంధనలలో ఇవ్వబడిన ప్రతీ ఆజ్ఞను పాటించాలి. వాటిలో ముఖ్యమైనవి దేవుడు ఒకేఒక్కడు, ఎలాంటి విగ్రహాలు, ప్రతిమలు చేయరాదు మరియు వాటిని పూజించరాదు. నిజానికి యేసు క్రీస్తు తాను దేవుడినని ఎప్పుడూచెప్పలేదు కాని ఆయన దేవుడి ప్రవక్తనని దేవుడిచే పంపబడ్డానని చెప్పారు. యోహాను సువార్త **14**వ అధ్యాయం, **24**వాక్యంలో **"and the word which ye hear is not mine, but the Father's which sent me."** మీరు వినుచున్న ఈమాట నాదికాదు, నన్ను పంపిన నా తండ్రిది. అలాగే యోహాను సువార్త **17**వ అధ్యాయం, **3**వాక్యంలో **"And this is life eternal, that they might know thee the only true God, and Jesus Christ, whom thou hast sent"** ఏకైక సత్య సర్వేశ్వరుడవగు నిన్నును,నీవు పంపిన యేసు క్రీస్తును వారు తెలుసుకొనుటయే నిత్యజీవవము. ఎవరైనా స్వర్గానికి వెళ్ళాలంటే ఆయన్ని దేవునిగా నమ్మాలనికాని, నేను మీ పాపాలకోసం

చనిపోతానని కాని ఎప్పుడూ అనలేదు. కాని ఆయన దేవుని ఆజ్ఞలను పాటించండి అని అన్నారు. మనం అపొస్తలుల కార్యములు **2**వ అధ్యాయం, **22**వాక్యంలో **"Ye men of Israel, hear these words; Jesus of Nazareth, a man approved of God among you by miracles and wonders and signs, which God did by him in the midst of you, as ye yourselves also know"** ఇస్రాయీలు ప్రజలారా**!** ఈమాటలను ఆలకింపుడు, నజరేయుడైన యేసును అధ్భుతముల ద్వారా, మహత్యాల ద్వారా, సూచనల ద్వారా దేవుడు మీకు రూఢి ఒనర్చెను. ఇది మీకై మీరు ఎరుగుదురు. ఏలయనగా దేవుడు వానిని ఆయన ద్వారా మీ మధ్యనే చేసెను. ఈ వాక్యం ద్వారా నజరేతు నివాసియైన యేసు దైవసంకల్పం ద్వారా అధ్భుతాలు ,మహత్యాలు, సూచనలు చేసి దేవునిచే నియమింపబడ్డారని తెలుస్తుంది. మరియు ఆజ్ఞలన్నింటిలో ప్రధానమైన ఆజ్ఞ ఏదని యేసును అడిగినప్పుడు మోషే ప్రవక్త **(**ఆయనపై శాంతి కలుగు గాక **!)**చెప్పిన దానినే ఆయన చెప్పారు. మార్కు సువార్త **12**వ అధ్యాయం, **29**వాక్యంలో

שמע ישראל יהוה אלהינו יהוה אחד׃

**"Shama Israelo Adna ilahaino adna ikad ".** ఇది హీబ్రూ భాషలోని వాక్యం, దీని అర్థం. **Hear oh Israel, the Lord our God, is one Lord'. That means... 'God is One and Only'.** అంటే "ఓ ఇస్రాయీలులారా ! వినండి, మన ప్రభువైన దేవుడు ఒకేఒక్క దేవుడు"

## ఇస్లాం మతంలో దేవుడు ఎవరు?

ఈ ప్రశ్నకు ఎవరైనా ఇవ్వగల సరైన సమాధానం ఖుర్ఆన్ లో సూర ఇఖ్లాస్, సూర నంబర్ **112** :ఆయత్ నంబర్ **1**నుండి **4**లో ఉంది. قُلْ هُوَ اللَّهُ أَحَدٌ **Say: "He is Allah, One and only.** చెప్పు: ఆయనే అల్లాహ్, ఒకేఒక్కడు . اللَّهُ الصَّمَدُ **"**సమద్" అనే పదాన్ని తర్జుమా చేయటం చాలాకష్టం. **"Allah is Self sufficient, Independent "** అల్లాహ్ ఎవరి అవసరమూ లేనివాడు, నిరాధారుడు.

لَمْ يَلِدْ وَلَمْ يُولَدْ **He begets not, nor was He begotten** ఆయనకెలాంటి సంతానమూ లేదు. ఆయన ఎవరికీ సంతానము కాదు. وَلَمْ يَكُنْ لَهُ كُفُوًا أَحَدٌ **And there is non comparable to Him, There is nothing like Him** ఆయనలాంటి వారెవరూ లేరు. అల్లాహ్ ఎవరు అన్న దానికి ఈసూరా నాలుగు వాక్యాల నిర్వచనం. వేదాంతశాస్త్రపు గీటురాయి. **"Touch Stone of Theology".**

**Theology** అనే పదానికి డిక్షనరీలో వేదాంతం, దేవుని గురించిన శాస్త్రము. **Theo** అంటే గ్రీకు భాషలో దేవుడు, **Logy** అంటే శాస్త్రము **Theology** అంటే దేవుని గురించిన శాస్త్రము.

ఎవరైనా బంగారం అమ్మాలన్న, కొనాలన్న ముందుగా బంగారం దుకాణానికెళ్లి దాన్ని వెలకట్టుకుంటారు. అక్కడ షాపాయన ఆ బంగారాన్ని గీటురాయిపై రుద్ది వాళ్ల దగ్గరున్న బంగారపు సాంపిల్స్ రంగులతో పోల్చుకుని **24** క్యారెట్లా లేక **22** క్యారెట్లా అసలు బంగారమా కాదా అన్నది మనకు చెబుతాడు. సూర ఇఖ్లాస్ అనేది దేవుని గురించిన శాస్త్రానికి గీటురాయి. ఇదొక గీటురాయి, ఆ వ్యక్తి లేదా వస్తువు దేవుడా కాదా అన్నదానికి ఆమ్ల పరీక్ష.

قُلْ هُوَ اللَّهُ أَحَدٌ **Say: "He is Allah, One and only**. చెప్పు: ఆయనే అల్లాహ్, ఒకేఒక్కడు .

اللَّهُ الصَّمَدُ **"Allah is Self sufficient, Independent "** అల్లాహ్ ఎవరి అవసరమూ లేనివాడు, నిరాధారుడు.

لَمْ يَلِدْ وَلَمْ يُولَدْ **He begets not, nor was He begotten** ఆయనకెలాంటి సంతానమూ లేదు. ఆయన ఎవరికీ సంతానము కాదు.

وَلَمْ يَكُن لَّهُ كُفُواً أَحَدٌ **And there is non comparable to Him, There is nothing like Him** ఆయనలాంటి వారెవరూ లేరు.

ఉదాహరణకు కొంతమంది భగవాన్ రజనీష్ దేవుడని అంటారు. హిందువులందరూ కాదు, కొంతమంది భగవాన్ రజనీష్ దేవుడని అంటారు.ఇప్పుడు ఆయన్ని ఈ గీటురాయి సూర ఇఖ్లాస్ తో పరిశీలిద్దాం. మొదటిది,

قُلْ هُوَ اللَّهُ أَحَدٌ **Say: "He is Allah, One and only**. చెప్పు: ఆయనే అల్లాహ్, ఒకేఒక్కడు .

రజనీష్ ఒకేఒక్కడా? ఇలాంటి బాబాలు, స్వాములు,మాతలు ముఖ్యంగా మనదేశంలో చాలామంది ఉన్నారు. అంటే ఆయన ఒక్కడు కాదు, కాని ఆయన అనుచరులు కాదు కాదు రజనీష్ ఒకేఒక్కడు ! అని అంటూ ఉండొచ్చు, పర్వాలేదు, మనం రెండో పరీక్షకు వెళదాం.

اللَّهُ الصَّمَدُ **"Allah is Self sufficient, Independent "** అల్లాహ్ ఎవరి అవసరమూ లేనివాడు, నిరాధారుడు. రజనీష్ నిరాధారుడా? ఆయన ఎవ్వరిపై ఆధారపడలేదా? ఆయన జీవిచరిత్ర ద్వారా మనకేం తెలుస్తున్నదంటే ఆయనకు అస్త్మా, డయాబెటిస్, **Chronic Backache** వెన్నునొప్పి ఉండేవని మరియు అమెరికా ప్రభుత్వం ఆయనపై విషప్రయోగం జరిపిందని ఆరోపించారు. చూడండి దేవునిపై విషప్రయోగమట ! మూడవ పరీక్ష

لَمْ يَلِدْ وَلَمْ يُولَدْ **He begets not, nor was He begotten** ఆయనకెలాంటి సంతానమూ లేదు. ఆయన ఎవరికీ సంతానము కాదు. అంటే ఆయనకు ఎవరూ పుట్టలేదు, ఆయనెవరికీ పుట్టలేదు. రజనీష్ కు తల్లిదండ్రులున్నారని, ఆయన మధ్యప్రదేశ్ లోని జబల్ పూర్ లో పుట్టారని, తరువాత ఆయన తల్లిదండ్రులు కూడా ఆయన శిష్యులుగా మారారని మనకు తెలుసు. రజనీష్ **1981** లో అమెరికా వెళ్ళి, అక్కడ **OREGON** లో రజనీష్ పురం అనే పట్టణాన్ని ఏర్పరుచుకున్నారని, తరువాత అమెరికా ప్రభుత్వం ఆయన్ని అరెస్టు చేసి జైల్లో పెట్టి, తరువాత అక్కడ్నుంచి పంపించివేసిందనీ మనకు తెలుసు. **1985** లో అమెరికా నుంచి వచ్చాక పూనేలో "రజనీష్ నియొ సన్యాస్ కమ్యూన్" పేర ఒక ఆశ్రమాన్ని స్థాపించుకున్నారు. తరువాత దాని పేరు "ఓషో కమ్యూన్" గా మార్చారు. ఓషో కమ్యూన్ లో ఆయన సమాధిపై **"OSHO - never born, never died, but visited the earth from 11th December 1931 to 19th Jan 1990"** "ఓషో జన్మించలేదు, మరణించలేదు. కాని 11 డిసంబర్ 1931 నుండి 19 జనవరి 1990 వరకు భూమిని దర్శించారని రాసియుంటుంది." కాని ఆయనకు 21 దేశాలకు వెళ్లేందుకు వీసా ఇవ్వలేదని రాయటం మర్చిపోయారు పాపం. ఊహించండి ! దేవుడు భూమిని దర్శించేందుకు వీసా కావాలట. రజనీష్ ని పంపించకపోతే ఆయన ఇంటిని మరియు ఆయన అనుచరుల ఇంటిని తగలబెడ్తామని గ్రీకు ఆర్క్ బిషప్ అన్నారు. ఆఖరి మరియు చాలా కఠినమైన పరీక్ష ఏమిటంటే وَلَمْ يَكُنْ لَهُ كُفُواً أَحَدٌ ఆయన లాంటి వారెవరూ లేరు. ఈ పరీక్షను అల్లాహ్ తప్ప ఎవరూ పాస్ కాలేరు. ఎప్పుడైతే దేవుడిలా ఉంటాడని ఊహించగలిగామో ఆయన దేవుడు కాదు. రజనీష్ కూడా మనలాంటి ఒకమనిషి, ఒకతల, రెండు చేతులు, రెండు కాళ్ళు, రెండు కళ్ళు, ఒక ముక్కు, ఒక నోరు, పెద్ద గడ్డం, పొడవైన జుట్టు , ఉండేవని మనందరికి తెలుసు. కాబట్టి ఆయన నిజమైన దేవుడు కాలేడు. ఎందుకంటే అల్లాహ్ లాంటి వారెవరూ లేరు. ఒకవేళ ఎవరైనా దేవుడు ఆర్నాల్డ్ ష్వార్జ్ నెగర్ (మిష్టర్ యూనివర్స్) కంటే వేయిరెట్లు బలవంతుడని అన్నారనుకోండి. ఎప్పుడైతే మనం దేవుడ్ని ఎవరితోనైనా పోల్చగలిగితే అతడు నిజమైన దేవుడు కాదని అర్థం. అది ఆర్నాల్డ్ తో అయిన ధారాసింగ్, కింగ్ కాంగ్ ఎవరితో అయినా సరే, అది వేయిరెట్లు కాని, మిలియన్ రెట్లు కాని ఎప్పుడైతే మనం దేవుడ్ని ఎవరితోనైనా పోల్చగలిగితే అతడు నిజమైన

దేవుడు కాదు. ఆయన లాంటి వారెవరూ లేరు. ఖుర్ ఆన్ లో ఇవ్వబడిన నాలుగు వాక్యాల నిర్వచనం – సూర ఇఖ్లాస్, ఇది దేవుని గురించిన శాస్త్రానికి గీటురాయి. ముస్లింలు అల్లాహ్ ను **GOD** లేదా దేవుడు అనికాక అల్లాహ్ అనే అరబీ పదంతో పిలిచేందుకే ఎందుకిష్టపడతారంటే అల్లాహ్ అనే పదం స్వచ్ఛమైన పదం. ఏకైక పదం. మరియు **GOD** లేదా దేవుడు అనే పదాలలో మార్పులు చేర్పులు చేయవచ్చు. ఎలాగంటే **GOD**కి **"S"** చేరిస్తే **GODS,** దేవుడు కాస్త దేవుళ్లు గా మారిపోతుంది అరబీ భాషలో అల్లాహ్ లు లేరు ఒకే ఒక్క అల్లాహ్. అలాగే **GOD** కి **DESS** చేరిస్తే **GODDESS** దేవుడు, దేవత గా మారిపోతుంది అరబీ భాషలో మగ అల్లాహ్, ఆడ అల్లాహ్ అని లేదు, అల్లాహ్ ఏకైక పదం ఏలింగమూ లేదు. అలాగే **GOD** కి **FATHER** చేరిస్తే **GODFATHER,** అలాగే **GOD** కి **MOTHER** చేరిస్తే **GODMOTHER** గా మారుతుంది. అరబీ భాషలో అల్లాహ్ అమ్మి, అల్లాహ్ అబ్బ అని లేదు. అల్లాహ్ అనే పదం స్వచ్ఛమైన పదం. అందుకే మేము ముస్లింలం అల్లాహ్ ను **GOD** లేదా దేవుడు అనికాక అల్లాహ్ అనే అరబీ పదంతో పిలిచేందుకు ఇష్టపడతాము. ముస్లిమేతరులకు అల్లాహ్ అనే అరబీ పదం తెలీదు కావున వారితో మాట్లాడేటప్పుడు అల్లాహ్ కు బదులు దేవుడు అని అంటే అభ్యంతరమేంలేదు. కాని సరైన పదమేమిటంటే అల్లాహ్. లెకపోతే ఖుర్ఆన్ లో సూర ఇస్రా, సూర నంబర్ **17** :ఆయత్ నంబర్ **110** లో సూచించిన మాదిరిగా

قُلِ ادْعُواْ اللَّهَ أَوِ ادْعُواْ الرَّحْمَـنَ أَيًّا مَّا تَدْعُواْ فَلَهُ الاٌّسْمَآءَ الْحُسْنَى

**Say: "Invoke Allah or invoke Ar-Rahman (the Most Gracious), by whatever name you invoke Him for to Him belong the Best Names**. మీరు అల్లాహ్ అని పిలవండి లేదా రహ్మాన్ ఏ పేరుతో పిలిచినా అవన్నీ ఆయనకు మంచిపేర్లే. మీరు అల్లాహ్ ను ఏ పేరుతో అయినా పిలవచ్చు కాని అది తప్పని సరిగా మంచిపేరై ఉండాలి. ఆ పేరుతో ఏ రూపం ఉండనిదై ఉండాలి. ఖుర్ఆన్ లో అల్లాహ్ కు చెందిన సుగుణాలు, పేర్లు దాదాపు 99 పేర్కొన బడ్డాయి. ఉదాహరణకు అర్రహ్మాన్, అర్రహీం, రబ్ , కరుణామయుడు , కృపాసాగరుడు, ప్రభువు ఇలా 99 సుగుణాలు, పేర్లు తెల్పబడ్డాయి.

సూర ఇస్రా, సూర నంబర్ **17** :ఆయత్ నంబర్ **110** లోనే కాక సూర తాహా, సూర నంబర్ **20** :ఆయత్ నంబర్ **8** మరియు సూర ఆరాఫ్, సూర నంబర్ **7** :ఆయత్ నంబర్ **180** అట్లే సూర హష్ర్, సూర నంబర్ **59** :ఆయత్ నంబర్ **24** లో కూడ, **"To Allah belongs most beautiful names"** అత్యంత శ్రేష్టమైన పేర్లన్నీ అల్లాహ్ కే చెందుతాయి. అంతేకాని సృష్టికర్త అంటే ఒక దేవుడు , ప్రభువు ,పోషించేవాడు ఇంకొక దేవుడు, కరుణామయుడు మరొక దేవుడు అనటం సరికాదు. ఇవన్నీ ఒకేఒక్క దేవుని గుణాలు, ధర్మాలు. అలాగే వర్షానికి ఒక దేవుడు, వాయుదేవుడు, సూర్యదేవుడు , సృష్టికర్త వీళ్లందరూ వేర్వేరు దేవుళ్లు అనటం కూడా తప్పే . ఎందుకంటే ఈగుణాలన్నీ సరైనవే కాని ఇవన్నీ ఒకే ఒక్క దేవుడివి. ఒకరి కంటే ఎక్కువ దేవుళ్లుంటే తప్పేంటని

బహుదైవారాధకులు అడొగొచ్చు. కాని ఎప్పుడైతే మనకు అనేకమంది దేవుళ్ళుంటే వారి మధ్య యుద్ధాలు, గొడవలు, అవుతుంటాయి. ప్రతి ఒక్కరు ఇంకొకరిపై గెలవాలని మరియు ఆయన అధికారాన్ని నెలకొల్పాలని తపిస్తుంటారు. మనం వాయుదేవుడు, అగ్నిదేవుడు, వర్షదేవుడు, సృష్టికర్త ఇలా విభజించుకుంటూ పోతే మనకు అనేక రకాల, అనేక మంది దేవుళ్ళుంటారు. అంటే ఒక దేవుడు మరొక దేవుడి పనులు చేయలేడు. ఒక దేవుడికి మరొక దేవుడి పనుల గురించి తెలియదు. అంటే అతడు అపరిపూర్ణ దేవుడు. అసలైన దేవుడు కాదు. మనం లాంటి అసంపూర్ణ, అశక్తుడైన దేవుడుని నమ్మాల్సిన అవసరం లేదు. మనం అన్ని అధికారాలు కల్గిన, అత్యంత శక్తివంతుడైన అసలైన దేవుడినే నమ్మాలి. మనం కొన్ని పురాణాలలో దేవతల మధ్య యుద్ధాలు, ఒకర్నొకరు చంపుకోవటం, ఒక దేవుడు మరొక దేవుడి సహాయంతో మూడో దేవుడిని చంపటం మనం వినే ఉన్నాం. ఖుర్ఆన్ లో సూర అంబియా, సూర నంబర్ **21** :ఆయత్ నంబర్ **22** లో "భూమ్యాకాశాల్లో ఒక్క దేవుడే కాక ఇతర దైవాలు కూడా ఉంటే భూమ్యాకాశాల వ్యవస్థ ఏనాడో విచ్ఛిన్నమై పోయేది. గందరగోళంగా ఉండేది." విశ్వంలో ఎలాంటి గందరగోళం లేదన్నది మనందరికి తెలుసు. ఖుర్ఆన్ లో సూర మూమినూన్, సూర నంబర్ **23** :ఆయత్ నంబర్ **91** లో అల్లాహ్ ఎవరినీ సంతానంగా చేసుకోలేదు, ఆయనతో పాటు మరేదేవుడు లేడు. ఇతర దేవుళ్ళున్నట్లయితే ప్రతీ దేవుడు తన సృష్టి తీసుకొని వేరయిపోతాడు. తర్వాత వారందరు ఒకరిపై ఒకరు దాడికి దిగుతారు. అంటే తప్పనిసరిగా ఒకేఒక్క దేవుడు ఉండాలి. మనం మత గ్రంధాలను పరిశీలించినట్లయితే అవన్నీ దాదాపు ఒకేఒక్క దేవుడిని నమ్ముతాయి. దేవుడిని నమ్మే ప్రతీమతం ఉన్నతస్థాయిలో ఒకేదేవుడిని నమ్ముతుంది. క్రిందిస్థాయి వాళ్లు అనేకమందిని నమ్మినా, ఉన్నతస్థాయిలో , ఆఖరున ఒకేదేవుడిని నమ్ముతాయి. దైవ గ్రంధాలన్నీ ఒకేఒక్క అసలైన దేవుడి గురించి చెప్పాయి . కాని తరువాత ఆ గ్రంధాలు మార్చివేయబడ్డాయి . కొన్ని విషయాలు కొత్తగా చేర్చబడ్డాయి, అపభ్రంశము చేయబడ్డాయి. Manipulated, Interpolated, corrupted by Whom ? and Why ? ఎవరు చేశారు ? మనుషులు ఎందుకోసం వారి సొంత అవసరాల కోసం , ప్రాపంచిక కోరికల కోసం. ఇలా ఆ మతం ఏకేశ్వరోపాసన నుండి బహుదైవారాధన మతంగా మరియు అద్వైతంగా మారిపోయింది. ఖుర్ఆన్ లో సూర బకరా, సూర నంబర్ **2** :ఆయత్ నంబర్ **79** లో చెబుతున్నట్లు

فَوَيْلٌ لِّلَّذِينَ يَكْتُبُونَ الْكِتَـــبَ بِأَيْدِيهِمْ ثُمَّ يَقُولُونَ هَـــذَا مِنْ عِندِ اللَّهِ لِيَشْتَرُواْ بِهِ ثَمَنًا قَلِيلاً فَوَيْلٌ لَّهُمْ مِّمَّا كَتَبَتْ أَيْدِيهِمْ وَوَيْلٌ لَّهُمْ مِّمَّا يَكْسِبُونَ

మరికొందరు, వారు స్వయంగా తమ చేజేతులా గ్రంధం రాసుకొని దానికి ప్రతిఫలంగా అత్యల్ప ప్రాపంచిక ప్రయోజనాలు పొందడానికి, ఇది దేవుని వద్ద నుండి వచ్చిన గ్రంధమని అంటారు. అలాంటి వారికి వినాశం తప్పదు, వారు కల్పించి రాసుకున్నదీ వారి వినాశానికే కారణభూతమవుతుంది తద్వారా వారు సంపాదించుకున్నది కూడ వారికి వినాశమే తెచ్చిపెడుతుంది. ప్రజలు ప్రాపంచిక ప్రయోజనాలకోసం దేవుని వద్ద నుండి వచ్చిన గ్రంధాన్ని మార్చివేశారని, వారు రాసుకున్నదీ, తద్వారా వారు సంపాదించుకున్నది కూడ వారికి వినాశమే తెచ్చిపెడుతుందని ఖుర్ఆన్ చెబుతుంది.

బౌద్ధమతం, కన్ఫూయిజం, మరియు తావోయిజం లాంటి మతాలు దేవుడు ఉన్నాడా, లేడా అన్న దాని గురించి ప్రస్తావించవు. వీటిని **Agonistic Religions** అజ్ఞేయతపు మతాలు అని అంటారు. జైనిజం నాస్థిక మతం, దేవుడులేడని అంటుంది. నాస్థికులకు మరియు అజ్ఞేయతావాదులకు కూడా దేవుని అస్థిత్వాన్ని నిరూపించవచ్చు. నాస్థికులను, అజ్ఞేయతావాదులను, ముస్లింలను, క్రైస్తవులను, బౌద్ధులను, జైనులను, శాస్త్రవేత్తలను, అందరినీ మనం ఖుర్ఆన్ లోని వివేకం, తర్కం, మరియు ఆధునికవిజ్ఞానం ద్వారా నిరూపించవచ్చుఇన్షా అల్లాహ్. ఇస్లాం తౌహీద్ ను నమ్ముతుంది. తౌహీద్ అనే పదాన్ని ఏకేశ్వరోపాసన, ఒకే దేవున్ని నమ్మటం, అని అనువదిస్తారు. కాని తౌహీద్ అంటే ఏకేశ్వరోపాసన కంటే కూడా చాలాఎక్కువ. తౌహీద్ అంటే ఒకేఒక్క దేవుడు అన్నదానిని ధృవీకరించటం, ఏకీకరించటం. తౌహీద్ అనే పదం వహద అనే అరబీ పదం నుంచి వచ్చింది. తౌహీద్ ను మూడుభాగాలుగా విశ్లేషిస్తారు. మొదటిది

తౌహీద్ రుబూబియత్:- అల్లాహ్ యె సృష్టికర్త, ప్రభువు, పుట్టించువాడు, పోషించువాడు, చావునిచ్చేవాడు, అని నమ్మటం. అంటే అన్ని కార్యాలు అల్లాహ్ ఒక్కడే నిర్వహిస్తాడు. ఆయన ఎవ్వరిపై ఆధారపడడు. అందరూ ఆయనపై ఆధారపడతారు. రెండవది

తౌహీద్ అస్మావస్సిఫాత్ :- ఖుర్ఆన్ మరియు హదీసుల్లో తెలిపిన అల్లాహ్ పేర్లు, సుగుణాలతోనే అల్లాహ్ ను పిలవాలి. వీటిలో ప్రధానంగా ఐదు విషయాలున్నాయి.

**1.** అల్లాహ్ మరియు ఆయన ప్రవక్త ఆయన్నిఎలా పిలిచారో అలాగే పిలవాలి.

**2.** అల్లాహ్ తనను తాను పిలవాలని సూచించిన విధంగానే పిలవాలి, వేరే పేర్లతో పిలువరాదు,. ఉదాహరణకు అల్లాహ్ కు కోపం వస్తుందని ఖుర్ఆన్ లో ఉంది అలాగని అల్లాహ్ ను కోపిష్టి అని ముక్కోపి అని పిలవరాదు. ఎందుకంటే ఇలాంటి పేరుతో ఆయన్ని ఖుర్ఆన్ లో ఎక్కడా పిలవలేదు.

**3.** అల్లాహ్ కు మానవుల గుణాలను అలవాట్లను ఇవ్వకూడదు, ఉదాహరణకు విశ్వాన్ని సృష్టించాక దేవుడు అలసిపోయాడని ఏడవరోజు విశ్రాంతి తీసుకున్నాడని, ఆయన పశ్చాతాప పడ్డారని కొన్ని గ్రంధాలు

పేర్కొన్నాయి. ఇవన్నీ మానవులకు సంభందించిన అవసరాలు. ఖుర్ఆన్ లో సూర షుఅరా, సూర నంబర్ **42** :ఆయత్ నంబర్ **11** లో

لَيْسَ كَمِثْلِهِ شَيْءٌ وَهُوَ السَّمِيعُ الْبَصِيرُ

**There is nothing like Him, and He is the All-Hearer, the All-Seer** యావత్తు విశ్వంలో ఆయన్ని పోలిన వస్తువేదీ లేదు. ఆయన సమస్తం వింటున్నాడు, చూస్తున్నాడు. ఆ వినటం, చూడటం మనలాగ కాదు. ఎందుకంటే మనం వినాలంటే శబ్ద తరంగాలు, చెవి కావాలి. అల్లాహ్ కు ఇవన్ని అవసరం లేదు. ఆయన వినటం, చూడటం అనేది మనకంటే భిన్నమైనది.

**4.** అల్లాహ్ యొక్క గుణాలను ఆయన సృష్టిలో ఎవ్వరికీ ఇవ్వకూడదు. ఉదాహరణకు మనం ఏ మనిషినీ ఇతనికి ఆరంభం, అంతం లేదు అనలేము ఏ మనిషినీ ఇతనికి చావులేదు, చిరంజీవి అని అనలేము.

**5.** ఆయన పేరును ఆయన సృష్టిలో ఎవ్వరికీ ఇవ్వకూడదు, ఒకవేళ ఇవ్వాలంటే ఆపేర్ల ముందు తప్పనిసరిగా అబ్ద్ అని చేర్చాలి. ఉదాహరణకు అర్రహీం ,అర్రహమాన్ కు అబ్ద్ చేర్చి అబ్దుర్రహీం, అబ్దుర్రహమాన్ అని పిలవాలి. అంటే కరుణామయుని సేవకుడు, కృపాసాగరుని సేవకుడు. అట్లే అబ్ద్ అనే పదాన్ని అల్లాహ్ పేరు ముందు తప్ప ఇతరుల పేర్ల ముందు చేర్చకూడదు. ఉదాహరణకు అబ్దుల్ నబీ లేదా అబ్దుర్రసూల్ ప్రవక్త సేవకుడు , సందేశహరుని సేవకుడు అని పిలవకూడదు. మూడవది

తౌహీద్ అల్ ఇబాద :- ఇబాద అనే పదం అబ్ద్ అనే పదం నుండి వచ్చింది. అబ్ద్ అంటే సేవకుడు, బానిస. ఇబాద అంటే ఆరాధన, ప్రార్ధన. ప్రార్ధన అంటే చాలామంది నమాజు చదవటం మాత్రమే అని అనుకుంటారు, నమాజు ఒక మంచి ఆరాధన పద్ధతి మాత్రమే, ఆరాధన అంటే నమాజు ఒక్కటే కాదు. పైన తెలుపబడినట్లుగా ఇబాద అనే పదం అబ్ద్ అనే పదం నుండి వచ్చింది, అబ్ద్ అంటే సేవకుడు, బానిస. ఇబాద అంటే సేవచేయటం, అంటే అల్లాహ్ యొక్క ఏ ఆజ్ఞను పాటించినా అది ఆరాధన, సేవే అవుతుంది. ఏ ఒక్కటి పాటించకపోయినా అది ఆరాధన కాదు. ఆరాధన అంటే ఉత్తి ప్రార్ధన, నమాజు మాత్రమే కాదు. ఈమూడవ భాగం లేకుండ ముందరి రెండుభాగాలు నిర్వీర్యమైపోతాయి. ప్రవక్త కాలంలో అరబ్బు బహు దైవరాధకులు కూడా మొదటి, రెండు భాగాలు తౌహీద్ రుబూబియత్, తౌహీద్ అస్మావస్సిఫాత్ ను నమ్మేవారు. కాని మూడవదానిని తౌహీద్ అల్ ఇబాద ను నమ్మేవారు కాదు. వీరిని ఖుర్ఆన్ సూర యూనుస్, సూర నంబర్ **10** :ఆయత్ నంబర్ **31** లో అవిశ్వాసులుగా, బహుదైవారాధకులుగా పేర్కొంది. "ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వారిని అడుగు మీకు భూమ్యాకాశాలనుండి ఉపాధినిస్తున్నదెవరు? మీరు వినే, చూసే శక్తులు మీకసలు ఎవరు ప్రసాదించారు? జీవులనుండి నిర్జీవులను, నిర్జీవులనుండి జీవులను తీస్తున్నదవరు? ఈ విశ్వవ్యవస్థను నియమబద్ధంగా

నిర్వహిస్తున్న శక్తి స్వరూపుడైవరు? వారు తప్పకుండా అల్లాహ్ యె అంటారు. మరి ఆ అల్లాహ్ యె మీ నిజ ప్రభువు అయినప్పుడు మీరు ఆయన్ని ఎందుకు పూజించరు ? ఆరాధించరు ?" ఇదే విషయం ఖుర్ఆన్ సూర జుఖ్ రుఫ్, సూర నంబర్ **43**:ఆయత్ నంబర్ **87** లోనూ ప్రస్తావించింది. "ఒకవేళ నీవు మిమ్మల్ని ఎవరు సృష్టించారని అడిగితే అల్లాహ్ అని వారు తప్పకుండ అంటారు మరి వీరు ఎలా మోసపోతున్నారు? " అరబ్బు బహు దైవరాధకులు, ప్రవక్త కాలంలో ఒకేఒక్క, సర్వోత్కృష్టుడైన దేవున్ని నమ్మినా, ఆయనతోపాటు **360** విగ్రహాలనూ ఆరాధించేవారు. ఒకవేళ ఎవరైనా అల్లాహ్ తోపాటు, వేరేవారిని ఆరాధిస్తే , పూజిస్తే వారు తౌహీద్ అల్ ఇబాద ను పాటించుటలేదు. ఈమూడింటిలో ఏది వదిలినా తౌహీద్ లో లోపం కలుగుతుంది. దీనిని షిర్క్ అంటారు. షిర్క్ అంటే అల్లాహ్ కు భాగస్వాములను చేయటం. ఖుర్ఆన్ దీనిని అత్యంతభయంకరమైన పాపంగా పరిగణిస్తుంది. తౌహీద్ లోని మూడు భాగాలలో దేన్ని విస్మరించిన అది షిర్క్ అవుతుంది. ఈవిషయాన్ని ఖుర్ఆన్ లో సూర నిసా, సూర నంబర్ **4**:ఆయత్ నంబర్ **48** మరియు **116** లో చెప్పబడింది. "దేవుడు తనకు సాటి కల్పించడాన్ని ఎట్టి పరిస్తితులలోనూ క్షమించడు, అది తప్ప ఇతర పాపాలను ఆయన తల్చుకుంటే క్షమిస్తాడు, దేవునికి సాటి కల్పించటమంటే ఘోరమైన పాపం మూట కట్టుకున్నట్లే. అలాగే సూర మాఇద, సూర నంబర్ **5**: ఆయత్ నంబర్ **72** లో

لَقَدْ كَفَرَ الَّذِينَ قَالُواْ إِنَّ اللَّهَ هُوَ الْمَسِيحُ ابْنُ مَرْيَمَ وَقَالَ الْمَسِيحُ يَابَنِى إِسْرَءِيلَ اعْبُدُواْ اللَّهَ رَبِّى وَرَبَّكُمْ إِنَّهُ مَن يُشْرِكْ بِاللَّهِ فَقَدْ حَرَّمَ اللَّهُ عَلَيهِ الْجَنَّةَ وَمَأْوَاهُ النَّارُ وَمَا لِلظَّـــلِمِينَ مِنْ أَنصَارٍ

**Surely, they have disbelieved who say: "Allah is the Messiah `Isa, son of Maryam.'' But the Messiah said: "O Children of Israel! worship Allah, my Lord and your Lord.'' Verily, whosoever sets up partners (in worship) with Allah, then Allah has forbidden Paradise for him, and the Fire will be his abode. And for the wrongdoers there are no helpers.**

మర్యం కుమారుడైన మసీహ్ దేవుడంటున్న వారు నిస్సందేహంగా అవిశ్వాసులై పోయారు, మసీహ్ ఇలా బోధిస్తుండేవారు ఇస్రాయీలు సంతతి ప్రజలారా దేవున్ని మాత్రమే ఆరాధించండి ఆయన నాకు ప్రభువే, మీకూ ప్రభువే దేవునికి ఇతరులను సాటి కల్పించేవారికి, దేవుడు స్వర్గ ప్రవేశం నిషేధించాడు. వారి నివాసం నరకమవుతుంది. అలాంటి దుర్మార్గులకు ఎవరూ సహాయం చేయలేరు. మొదట్లో తెలిపిన విధంగా

تَعَالَوْاْ إِلَى كَلِمَةٍ سَوَآءٍ بَيْنَنَا وَبَيْنَكُمْ

**Come to a word'' that is the same between us and you** మాకు మీకు మధ్య ఉమ్మడిగా ఉన్న ఒక మంచి విషయాన్ని అంగీకరిద్దాం రండి. ఆ మంచి విషయమమేమిటంటే أَلاَّ نَعْبُدَ إِلاَّ اللّه

**That we worship none but Allah (Alone),** మనం అల్లాహ్ ను తప్ప మరెవ్వరిని ఆరాధించకూడదు. అల్లాహ్ ని నమ్మటం మాత్రమే సరిపోదు,

أَلاَّ نَعْبُدَ إِلاَّ اللّه وَلاَ نُشْرِكَ بِهِ شَيْئاً

**That we worship none but Allah (Alone), And that we associate no partners with Him** మనం అల్లాహ్ ను తప్ప మరెవ్వరిని ఆరాధించకూడదు, మరియు ఆయనకు సాటి కల్పించకూడదు. ఉత్తిగా నమ్మితే సరిపోదు, ఆయన్నే ఏ భాగస్వామి లేకుండా ఆరాధించాలి.

ఈ చిరు పుస్తకాన్ని ముగించే ముందు ఖుర్ఆన్ లోని కొన్ని వాక్యాలను మీ ముందుంచదలచాను. అవి సూర అన్ ఆమ్ , సూర నంబర్ **6**: ఆయత్ నంబర్ **108** లో (విశ్వాసులారా) నిజమైన దేవున్ని వదిలి వారు పూజిస్తున్న మిధ్యాదైవాలను మీరు దూషించకండి. అలా చేస్తే వారు బహుదైవారాధనను కూడా మించిపోయి, అజ్ఞానంతో నిజమైన దేవున్నే (అల్లాహ్ ను) దూషించడానికి సిద్ధ పడతారు.

అలాగే సూర లుక్మాన్ , సూర నంబర్ **31**: ఆయత్ నంబర్ **27** లో ప్రపంచంలోని చెట్లనన్నింటిని కలాలు గాను, యావత్తు సముద్రాల జలాలతో పాటు అదనంగా మరో ఏడు సముద్రాల నీటిని సిరాగాను మార్చిన దేవునికి సంబందించిన విషయాలు పూర్తికావు. దేవుడు అపార శక్తిమంతుడు, వివేకవంతుడు.

మరియు సూర హజ్ , సూర నంబర్ **22**: ఆయత్ నంబర్ **73** లో మానవులారా ఒక ఉదాహరణ ఇస్తున్నాం వినండి మీరు దేవున్ని వదిలి ప్రార్ధిస్తున్న మిధ్యాదైవాలన్ని కలిసి కనీసం ఈగనైనా సృష్టించలేవు పైగా ఆ ఈగ వాటి దగ్గరనుండి ఏదైనా వస్తువును గుంజుకుంటే ఆ వస్తువును కూడా అవి దాన్నుండి విడిపించుకోలేవు. సహాయం అర్ధించేవారు, అర్ధించబడేవారు ఇద్దరూ బలహీనులే, అసలైన శక్తమంతుడు అల్లాహ్ (దేవుడు) మాత్రమే. అందుకే సర్వ స్త్రోత్రాలు, ప్రశంసలు సమస్తలోకాలకు ప్రభువైన అల్లాహ్ మాత్రమే చెల్లును.